40 కోట్లతో భారీ హైడ్రాలిక్ ఫైర్ ఫైటర్

- 6 కోట్లతో ఫైర్ ఫైటింగ్ రోబో కొనుగోలు..
- ప్రతిపాదనలు సిద్ధం చేసిన అగ్నిమాపకశాఖ

హైదరాబాద్, జనవరి 7 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అగ్నిమాపక శాఖ మరింత బలోపేతం కానున్నది. ఈ ఏడాది చివరిలోగా రూ.73.41 కోట్లు వెచ్చించి పలు అగ్నిమాపక యంత్రాలను సమకూర్చుకోనున్నది. 15వ ఆర్థిక సంఘం నుంచి రాష్ట్ర ఎస్డీఆర్ఎఫ్‌కు రూ.190.14 కోట్ల నిధులు రావల్సి ఉన్నది. ఇందులో తొలి విడతగా విడుదలయ్యే రూ.73.41 కోట్లతో కొత్త వాహనాలను కొనుగోలు చేసేందుకు కేంద్ర హోంశాఖకు ప్రతిపాదనలు పంపినట్టు ఫైర్ డీజీ వై నాగిరెడ్డి వెల్లడించారు. బహుళ అంతస్థుల భవనాల్లో ప్రమాదాల్లో చిక్కుకున్నవారిని రక్షించేందుకు దాదాపు రూ.40 కోట్ల వ్యయంతో 104 మీటర్ల ఎత్తయిన హైడ్రాలిక్ ఫైర్ ఫైటర్‌ను కొనుగోలు చేయనున్నట్టు తెలిపారు. పారిశ్రామికవాడల్లో అగ్నిప్రమాదాలు, కెమికల్ బ్లాస్ట్‌లు జరిగినప్పుడు నష్టాన్ని నిరోధించడంలో అగ్నిమాపక సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారంగా రూ.6 కోట్లతో ఫైర్ ఫైటింగ్ రోబోను కొనుగోలు చేయనున్నట్టు చెప్పారు. వీటితోపాటు 18 వాటర్ టెండర్లు, 18 మిస్ట్ మినీ వాటర్ టెండర్లు, 18 థర్మల్ ఇమేజింగ్ కెమెరాలు, 18 పోర్ట బుల్ పంపులు తదితర యంత్రాలను కొనుగోలు చేయనున్నట్టు వివరించారు. రెండో విడతలో కేంద్రం నుంచి విడుదలయ్యే రూ.66.56 కోట్లతో 68 మీటర్ల ఎత్తు వరకు వెళ్లగలిగే టర్న్ టేబుల్ ల్యాడర్‌తోపాటు పలు ఇతర పరికరాలను కొనుగోలు చేయనున్నట్టు తెలిపారు.

లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- మిర్యాలగూడ డ్రైవర్, ప్రయాణికురాలు మృతి
- ఏడుగురికి తీవ్రగాయాలు
- నెల్లూరు జిల్లాలో ప్రమాదం

హైదరాబాద్, జనవరి 7 (నమస్తే తెలంగాణ)/నేరేడుచర్ల: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డిపో నుంచి తిరుపతికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆదివారం తెల్లవారుజామున ఏపీలోని నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం మోచర్ల వద్ద ప్రమాదానికి గురైంది. రోడ్డుపక్కన నిలిపి ఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ పోకల వినోద్‌కుమార్(28) అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ వెనుక సీట్‌లో కూర్చున్న నేరేడుచర్లకు చెందిన మంత్రిప్రగడ సీతమ్మ (56) కావలి దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందింది. సీతమ్మ కొడుకు సీతారాం పరిస్థితి కూడా విషమంగా ఉంది. సంక్రాంతి పండుగను నెల్లూరులో ఉంటున్న తన కూతురి వద్ద జరుపుకోవడానికి కొడుకుతో కలిసి సీతమ్మ వెళ్తుండగా, ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలిసింది.

అన్నను కిడ్నాప్ చేయించిన చెల్లి

- ప్రియుడితో కలిసి బాబాయ్ బిడ్డ ప్లాన్
- రూ.2 కోట్లు కొట్టేసేందుకు భారీ కుట్ర
- ఐదుగురు అరెస్టు.. పరారీలో ఇద్దరు
- 48 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులు

గచ్చిబౌలిలోని డీసీపీ కార్యాలయంలో వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ ఇన్‌చార్జి డీసీపీ శ్రీనివాస్‌రావు

శేరిలింగంపల్లి, జనవరి 7: బాబాయ్ బిడ్డను సొంత చెల్లి కంటే ఎక్కువ ప్రేమగా చూసుకున్నాడు. అవసరాల్లో ఆదుకున్నాడు. ఖరీదైన కానుకలు ఇచ్చాడు. కానీ, ఆ చెల్లి ప్రియుడితో కలిసి అన్న కిడ్నాప్‌కు ప్లాన్ చేసింది. రూ.2 కోట్లు దోచేందుకు కుట్ర పన్నింది. చివరికి పోలీసులకు చిక్కి కటకటాలపాలైంది. గచ్చిబౌలిలోని డీసీపీ కార్యాలయంలో మాదాపూర్ ఇన్‌చార్జి డీసీపీ శ్రీనివాస్‌రావు ఆదివారం కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. ఖమ్మం జిల్లాకు చెందిన గుర్రం సురేందర్ (35) భార్య, కుమారుడితో కలిసి హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లో నివాసం ఉంటున్నారు. సురేందర్ ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో, ఆయన భార్య ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. సురేందర్ బాబాయి కూతురు అయిన గుర్రం నిఖిత గచ్చిబౌలిలోని ఓ సంస్థలో ఉద్యోగం చేస్తున్నది. తనతోపాటు పనిచేసే కృష్ణా జిల్లాకు చెందిన బల్లిపార వెంకటకృష్ణ (28)ను నిఖిత ప్రేమించింది. పెండ్లిచేసుకొని విలాసవంతమైన జీవితం గడిపేందుకు డబ్బు కావాలని, ఇందుకోసం ఏదైనా చేయాలని ఇద్దరూ భావించారు. ఆర్థికంగా స్థిరపడిన తన అన్న సురేందర్‌ను కిడ్నాప్ చేయాలని ప్రియుడు వెంకటకృష్ణతో కలిసి నిఖిత కుట్ర పన్నింది. వెంకటకృష్ణ తన పాత స్నేహితుడు, అత్తాపూర్‌కు చెందిన నేరస్థుడు గుంజపోగు సురేశ్‌ను నిఖితకు పరిచయం చేశాడు. వీరు ముగ్గురు కలిసి సురేందర్ కిడ్నాప్‌కు ప్లాన్ చేశారు. సురేశ్‌తోపాటు మోహిదీపట్నం అంబేద్కర్‌నగర్‌కు చెందిన రామగళ్ల రాజు(20), బోజగుట్టకు చెందిన షిండే రోహిత్ (19), కడ్తాల్‌కు చెందిన చందు, రాజేంద్రనగర్‌వాసి వెంకట్ ముఠాగా ఏర్పడ్డారు. కొత్త ప్రదేశానికి సురేందర్‌ను తీసుకురావాలని నిఖితకు సురేశ్ సూచించాడు. ప్లాన్‌లో భాగంగా ఈ నెల 4న సురేందర్‌కు ఫోన్‌చేసిన నిఖిత.. ఆఫీస్‌లో ఓ వ్యక్తి తనను ఇబ్బంది పెడుతున్నాడని, ఖాజాగూడ లింకరోడ్డు వద్దకు రావాలని నమ్మించింది. సాయంత్రం 6:30 గంటలకు ఖాజాగూడ లింకరోడ్డు వద్దకు వచ్చిన సురేందర్ నిఖితతో మాట్లాడుతుండగా, స్విఫ్టు డిజైర్ కారులో వచ్చిన సురేశ్ గ్యాంగ్ అతడిని బలవంతంగా కారులో కుక్కి ఉడాయించారు.

స్థానికుల చైతన్యం.. బెడిసికొట్టిన పన్నాగం

గమనించిన స్థానికులు డయల్ 100కు ఫోన్ చేసి కిడ్నాప్ గురించి చెప్పారు. కాసేపటికే అక్కడకు చేరుకున్న పెట్రోలింగ్ పోలీసులు అక్కడే ఉన్న నిఖితను ప్రశ్నించారు. తనకు తెలియదని బుకాయించింది. తర్వాత తన అన్న సురేందర్‌ను ఎవరో కిడ్నాప్ చేశారని రాయదుర్గం పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. అప్రమత్తమైన పోలీసులు ఆరు బృందాలను రంగంలోకి దించారు. ఇంతలోనే సురేశ్ గ్యాంగ్ సురేందర్ భార్యకు ఫోన్‌చేసి 'నీ భర్తను కిడ్నాప్ చేశాం.. విడిచిపెట్టాలంటే రూ.2 కోట్లు ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు. అనివార్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని, పోలీసులు గాలిస్తున్నారని సురేందర్‌కు నిఖిత సమాచారం అందించింది. కంగుతిన్న గ్యాంగ్ మరి కాసేపటికి ఫోన్‌చేసి రూ.1 కోటి ఇస్తే చాలని, ఇంకాసేపటికి రూ.20 లక్షలు ఇచ్చినా చాలని సురేందర్ భార్యకు తెలిపారు. కడ్తాల్–ఆమనగల్ రహదారిలో కారులో వెళ్తుండగా కిడ్నాపర్ల కారు బ్రేక్ డౌన్ అయింది. సురేశ్ నిఖితకు కాల్‌చేసి వెంటనే ఓ కారు పంపించాలని చెప్పడంతో వెంకటకృష్ణ కారుతో కిడ్నాపర్ల వద్దకు చేరుకున్నాడు. అప్పటికే భయపడిన గ్యాంగ్‌లో ఇద్దరు వెంకట్, చందు తప్పుకున్నారు. సురేశ్, వెంకటకృష్ణ, రాజు, రోహిత్.. సురేందర్‌ను ఎక్కించుకుని శ్రీశైలం వెపు వెళ్లారు. మార్గమధ్యంలో ఆత్మకూరు అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద అక్కడి సిబ్బంది కారును అపేందుకు ప్రయత్నించగా కంగారుపడ్డ గ్యాంగ్ కారును డీవైడర్‌కు ఢీకొట్టారు. సురేందర్ హెల్ప్.. అంటూ గట్టిగా అరవడంతో కారు అక్కడే వదిలేసి సురేశ్ గ్యాంగ్ అడవిలోకి పారిపోయింది. రాయదుర్గం పోలీసుల బృందం అక్కడకు చేరుకొని అటవీశాఖ సిబ్బందితో కలిసి సురేశ్, వెంకటకృష్ణ, రాజు, రోహిత్‌ను పట్టుకున్నారు. నిఖితను కూడా అదుపులోకి తీసుకున్నారు. నిఖిత ప్రియుడిదీ నేరచరిత్రేనని పోలీసులు వెల్లడించారు.

ప్రభాకర్ మృతికి పద్మశాలి సంఘం నివాళి

హైదరాబాద్, జనవరి7 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్‌రావు ఆకస్మిక మృతికి అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం నేతలు ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ప్రభాకర్ మృతి పద్మశాలి సమాజానికి తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబసభ్యులకు మాజీ విప్ అనిల్, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, పుట్టా పాండురంగయ్య, బోల్ల శివశంకర్, చేనేత విభాగం అధ్యక్షుడు యర్రమాద వెంకన్న, నటి పూనమ్ కౌర్ తదితరులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రాణం తీసిన పతంగి

విద్యుత్తు షాక్ తగిలి బాలుడి మృతి

మర్కూక్, జనవరి 7: పతంగి ఎగురవేస్తుండగా విద్యుత్తు తీగలు తగిలి బాలుడు మృతిచెందాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకున్నది. మర్కూక్‌కు చెందిన బుర్ర సాత్విక్ (10) స్నేహితులతో కలిసి పతంగులను ఎగురవేశాడు. అయితే.. బాలుడి తండ్రి బుర్ర అశోక్.. సాత్విక్‌ను బావి వద్దకు తీసుకెళ్లాడు. బావి దగ్గర ఆడుకుంటుండగా బాలుడికి సన్నటి కాపర్ వైరు దొరికింది. ఆ వైర్‌ను గాలిపటానికి కట్టుకొని గాల్లోకి ఎగురవేశాడు. ఈ క్రమంలో బావి వద్ద ఉన్న 11 కేవీ విద్యుత్తు తీగలకు కాపర్ వైర్ తగలడంతో బాలుడు ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే బాలుడికి సీపీఆర్ చేసినా ఫలితం లేకుండా పోయింది. గజ్వేల్ దవాఖానకు తరలించగా అప్పటికే సాత్విక్ మృతి చెందాడు.

మాంజాతో తెగిన చెవి

భిక్కనూరు, జనవరి 7: పతంగి మాంజా తగిలి ఓ వ్యక్తి చెవి తెగిపోగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌లో శనివారం సాయంత్రం చోటుచేసుకున్నది. మండలంలోని తిప్పాపూర్‌కు చెందిన సాయి, అర్విం ద్ ద్విచక్ర వాహనంపై భిక్కనూరు నుంచి రామాయంపేటకు బయల్దేరారు. సిద్ధరామేశ్వర స్వామి ఆలయ కమాన్ వద్దకు చేరుకోగానే పిల్లలు ఎగురవేస్తున్న గాలిపటం మాంజా తగిలి అర్విం‌ద్ చెవి తెగిపోగా, సాయి ముఖం, మెడపై గాయాలయ్యాయి. ఇద్దరిని చికిత్స నిమిత్తం కామారెడ్డి దవాఖానకు తరలించారు.

తండ్రి మృతి.. తట్టుకోలేక కూతురు!

మృత్యువులోనూ వీడని తండ్రీకూతుళ్ల బంధం

దామోదర్ (ఫైల్)

సునీత(ఫైల్)

జడ్చర్లటౌన్, జనవరి 7: తండ్రి మరణాన్ని తట్టుకోలేక కూతురు మృతి చెందింది. ఈ ఘటన ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో వెలుగుచూసింది. జడ్చర్ల పట్టణంలోని వెంకటేశ్వరకాలనీలో నివాసముంటున్న దామోదర్(82) గుండెపోటుతో శనివారం రాత్రి మృతి చెందారు. ఆదివారం తండ్రి అంత్యక్రియల సమయంలో సునీత (52) భోరున విలపిస్తూ.. ఒక్కసారిగా కుప్పకూలింది. కుటుంబసభ్యులు వెంటనే ఆమెను జడ్చర్ల దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

తమ్ముడి మరణంతో ఆగిన అక్క గుండె

మహబూబాబాద్ రూరల్, జనవరి 7: అనారోగ్యంతో తమ్ముడు మరణించాడు. దానిని తట్టుకోలేక అక్క గుండెపోటుతో మృతి చెందింది. ఈ ఘటన ఆదివారం మహబూబాబాద్ మండలంలో చోటుచేసుకున్నది. పర్వతగిరికి చెందిన ఎండీ ఇబ్రహీం (72) అనారోగ్యంతో శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. తమ్ముడి మృతదేహాన్ని చూసిన అక్క షేక్ మోదీన్ బీ (76) బోరున విలపిస్తూ.. గుండెనొప్పితో కుప్పకూలింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మోదీన్ బీ మృతి చెందింది. ఒకే రోజు అక్క, తమ్ముడు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

చర్చి శ్లాబ్ కూలి కార్మికుడి మృతి

మరో 10 మందికి గాయాలు

కోహీర్, జనవరి 7: నిర్మాణంలో ఉన్న చర్చి శ్లాబ్ కూలి ఓ కార్మికుడు మృతి చెందాడు. మరో 10 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో ఆదివారం చోటుచేసుకున్నది. కోహీర్ నిర్మాణంలో ఉన్న మెథడిస్ట్ చర్చి శ్లాబ్ కూలిపోయి బర్మాకు చెందిన ఖాసీముల్లా షేక్(19) మృతి చెందాడు. జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, హైదరాబాద్‌కు చెందిన కార్మికులు శ్లాబ్ పనుల్లో నిమగ్నమయ్యారు. యంత్రం సహాయంతో పైకప్పు వేస్తున్న సమయంలో అకస్మాత్తుగా కూలింది. దీంతో ఖాసీముల్లా షేక్‌తోపాటు మరో పది మందికి గాయాలయ్యాయి. స్లాబ్ వేసేందుకు వినియోగించే ఇనుప చువ్వలు, కట్టెలు వారిపై పడటంతో గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఖాసీముల్లా షేక్ సంగారెడ్డి జిల్లా దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.

శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
ఎఎఎ - అమీర్‌పేట్ 4.40PM | టివోలి - సికింద్రాబాద్ 10.30AM
పిసీ స్క్వేర్ - ఉప్పల్ 7.50PM | జెపి - చందానగర్ 4.40,7.40PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.55PM | గచ్చిబౌలి 7.00PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.40PM | ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ 11.40,6.25
సినీప్లానెట్ - కొంపల్లి 7.50PM

తగ్గించిన టిక్కెట్ల రేట్లతో 150 /-తో మాత్రమే
సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
తగ్గించిన టిక్కెట్ల రేట్లతో 150/-తో మాత్రమే
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఎఎంబి - గచ్చిబౌలి 10.35, 1.10,4.30,7.10,10.40
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
లక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.159.30PM
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.45
తగ్గించిన టిక్కెట్ల రేట్లతో 175/- 250/-తో మాత్రమే
ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.50,2.30,5.35,8.15,11.15
మంత్రామాల్ - అత్తాపూర్ 10.20,1.15,4.30,10.55
ఆర్.కె - బంజారాహిల్స్ 12.50,7.35,10.45PM
సుధ - శాలిబండ 3.55,11.00PM
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.50,7.00,10.10PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.50,7.30,10.30PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15,6.30,10.30PM
జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి 12.25,3.30,6.35,9.40
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.25,1.05,7.40,10.50
ఎం.పి.మాల్ - కాచిగూడ 12.30,10.20PM
గలేరియా - పంజాగుట్ట 1.20,7.00,10.10PM
సత్వనెక్లిస్ - కవాడిగూడ 12.45,3.50,7.00,10.00
పివిఆర్ - ఎర్రమంజిల్ 12.30,7.40,10.50PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 12.30,3.40,6.45,9.50
పివిఆర్ - మూసారంబాగ్ 4.15,7.40,10.50PM
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 12.30,3.45,10.40PM
ప్రెస్టిజ్ ఫ్లైమ్ - గచ్చిబౌలి 11.10,1.10,7.40PM
మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 1.00,4.00,10.50PM
ఐకాన్ - హైటెక్ సిటీ 12.25,7.00,10.10PM
మిరజ్ సినిమాస్ - చందానగర్ 1.00,4.00,10.50PM
ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.05,7.30PM
రాఘవేంద్ర - మల్కాజిగిరి 1.20,4.20,7.40PM
ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 11.50,7.00,10.10PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.20,7.50,10.40PM
మంజీర మాల్ - కూకట్‌పల్లి 10.20,4.15,11.00PM
ఎఎంఆర్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,11.30
CCPL - మల్కాజ్‌గిరి 10.00,1.00,7.50PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.00,1.30,4.30,7.30,10.30
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,4.30,11.10PM
తగ్గించిన టిక్కెట్ల రేట్లతో 150/-తో మాత్రమే
వెంకటరమణ/పద్మావతి - కాచిగూడ 11.30,6.15PM
సూపర్ 70 - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
తాక్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మి 70 - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
రంప 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
ఏషియన్ జ్యోతి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటసాయి ఎ/సి- కీసర 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి- తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
మెట్రో ఎ/సి - బహదూర్‌పుర 11.302.30,6.30,9.30
మహేశ్వరి ఎ/సి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముకుంద్ -మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
ఆర్.కె - బంజారాహిల్స్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మీరజ్ సినిమాస్ - చందానగర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీనరసింహ - మియాపూర్
గలేరియా - పంజాగుట్ట | ఎఎంఆర్ - మౌలాలి
పివిఆర్ - ఎర్రమంజిల్ | ప్లాటినమ్ - అమీర్‌పేట్
పివిఆర్ - మూసారంబాగ్ | ఎంక్యూబ్ - అత్తాపూర్
ప్రెస్టిజ్ ఫ్లైమ్ - గచ్చిబౌలి | సినీ స్క్వేర్ - ఉప్పల్
ఐకాన్ - హైటెక్ సిటీ | ఎం.జె.ఆర్ - నారపల్లి
ATRIUM మాల్ -గచ్చిబౌలి | జిపిఆర్ - కూకట్‌పల్లి
ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | ఏషియన్‌రాధిక - కాప్రా
లులు మాల్ - కూకట్‌పల్లి | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
CCPL - మల్కాజ్‌గిరి | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
మంత్రామాల్ - అత్తాపూర్ | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
సుధ - శాలిబండ | టివోలి - సికింద్రాబాద్
ఐనాక్స్ - బంజారాహిల్స్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
జి.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి | షా కాంప్లెక్స్ - చింతల్
ఎం.పి.మాల్ - కాచిగూడ | ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ | జెపి ఎ/సి - చందానగర్
అశోక ఎ/సి - వై.జంక్షన్
మరియు మీ అభిమాన థియేటర్లలో

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00,9.00PM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్‌టీఆర్‌గార్డెన్స్ 11.00,11.05
పిసీ స్క్వేర్ - ఉప్పల్ 1.10PM
టివోలి ఎ/సి- సికింద్రాబాద్ 10.00,4.10,10.50
మూసాపేట్ 6.15PM
మంజీర - కూకట్‌పల్లి 3.40PM
జెపి - చందానగర్ 1.20PM
మమత 70 - కరీంనగర్ , శాంతి 70 - కామారెడ్డి, ఎపిడి తిరుమల 70 - మహబూబ్‌నగర్, శ్రీనివాస 70 - వనపర్తి
హిందీ వెర్షన్
యాకుత్ మహల్ - యాకుత్‌పురా 11.30,3.00,6.30,9.45
ప్రియా 70 ఎ/సి - మల్లేపల్లి 11.00,2.30,6.00,9.30
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.00,11.05PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 6.00PM
ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 11.00PM
జి.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి 1.55PM
సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.50PM
ఎం.పి. ఎ/సి - కాచిగూడ 6.20PM
ఇన్‌ఆర్బిట్ ఎ/సి - మాదాపూర్ 10.15PM
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 5.40PM
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 3.40PM
అశోక మాల్ - వై.జంక్షన్ 6.50PM
గలేరియా - పంజాగుట్ట 4.30PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.20PM
పివిఆర్ ఎ/సి - ఎర్రమంజిల్ 10.15PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.20PM
పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ 10.50PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.20PM
ప్రెస్టిజ్ ఫ్లైమ్ ఎ/సి - గచ్చిబౌలి 10.40PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50PM
ఐకాన్ ఎ/సి- హైటెక్ సిటీ 10.50PM
లక్ష్మీనరసింహా - మియాపూర్ 10.50PM
ATRIUM-గచ్చిబౌలి 3.50PM
ఎస్2 సినిమాస్ - మల్లాపూర్ 3.00PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.10PM
CCPL - మల్కాజ్‌గిరి 4.00PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00PM
DSL ఎ/సి - ఉప్పల్ 11.15PM
టివోలి - సికింద్రాబాద్ 10.00,4.10,10.50
మంత్రామాల్ -అత్తాపూర్ 3.55PM
ఎఎంబి - గచ్చిబౌలి 12.30,10.15
సుధ ఎ/సి - శాలిబండ 7.20PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 3.00PM
ఎఎంఆర్ - మౌలాలి 3.45PM

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15PM
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
టివోలి - సికింద్రాబాద్ 1.20,7.50
ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.35,5.25,8.15
మీరజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 7.10PM
ఆర్.కె - బంజారాహిల్స్ 1.10,7.45PM
మీరజ్ ఎ/సి - ఐడిపిఎల్ 7.10PM
సెంట్రల్ - పంజాగుట్ట 12.45,7.35PM
మీరజ్ ఎ/సి - చందానగర్ 7.10PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.20,9.40PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.30PM
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 7.25,10.40PM
లక్ష్మీనరసింహా - మియాపూర్ 7.30PM
గలేరియా -పంజాగుట్ట 12.45,7.35PM
ప్లాటినమ్ ఎ/సి - అమీర్‌పేట్ 4.30PM
పివిఆర్ - ఎర్రమంజిల్ 3.45,10.10PM
మౌలాలి 10.15,1.15,4.15,7.15,10.15
పివిఆర్ - మూసారంబాగ్ 12.25,7.35PM
రాధిక ఎ/సి - కాప్రా 7.15PM
ప్రెస్టిజ్ ఫ్లైమ్ - గచ్చిబౌలి 2.20PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,9.30
ఐకాన్ - హైటెక్ సిటీ 1.10,7.25PM
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 1.50PM
ATRIUM - గచ్చిబౌలి 4.15,10.40PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 1.50,4.40,7.30,10.30
ఎస్2 - మల్లాపూర్ 1.15,7.15PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.30,7.25,10.20
లులు మాల్ - కూకట్‌పల్లి 4.20,7.35PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.50,7.40PM
CCPL - మల్కాజ్‌గిరి 4.50,8.00PM
కూకట్‌పల్లి 9.45,4.35,7.40
డి.యస్.ఎల్ ఎ/సి-